సరాసరి పల్లెలోకె వస్తుంది. ఏబాధా వుండదు. రాయుడిగారితో ఈ విషయం చెప్పాలను కున్నాడు.

వెంటనే నీరుగారిపోయాడు.

హైస్కూలు విషయంలో ఆయన శ్రద్ధ అట్లావుంది వంతెనంటే అసలు వినడేమో. అయినా ఒకసారి చెప్పిచూద్దా మనుకున్నాడు.

ఆ సాయంత్రం ఆయనదగ్గరకు వెళ్లాడు.

"కాలువ మీద వంతెన వుంటే బస్సులు సరాసరి లోపలికే వస్తాయి కదండీ ?!" అన్నాడు.

రాయుడుగారు విరగబడి నవ్వారు. రాఘవయ్య శ్రుతి కలిపాడు.

"నీకా ఆలోచన యిప్పుడొచ్చిందయ్యా. ప్రభుత్వానికి ఎప్పుడో వచ్చింది." అన్నారు నవ్వుతూ.

"మరి వంతెన "

"వంతెన మేము వేయిస్తామటయ్యా. వంతెనవేస్తే బస్సులు వూర్లోకి వచ్చేస్తాయి. వూరంతా దుమ్ము మన ఆరోగ్యం చెడిపోతుంది. అందుకే వంతెన వేయించకుండా చేసాము "

తెల్లబోయాడు మూర్తి నోట మాట రాలేదు ప్రపంచంలో ఇంతకంటే పాతకాలపు మనిషి ఎవరూ వుండరనుకున్నాడు

* * *

రమణ వూర్నించి వచ్చాడు.

మూర్తి, రమణ కాలువదగ్గరకు షికారుకు వెళ్లారు మూర్తి అన్నివిషయాలు రమణతో చెప్పాడు

"నాకు తెలుసు మూర్తీ ఆయన బి సి. నాటి ఫెలో, ఆయన చెప్పిందే వేదవాక్కు అంటారు ఊరిపెద్దలు ఊరి పెద్దల



నిర్బంధించబడిన ప్రముఖ దొంగ రవాణా వ్యాపారి సుకర్ నారాయన్ బాఖియా.


## గంగిరెద్దులు

మాటను కాదనలేరు ప్రజలు. .ఇక ఈవూరు ఎప్పుడభివృద్ధి చెందుతుందో." అన్నాడు రమణ.

" ... కానీ ... నాకు ఒక్కటి నచ్చింది రమణా. ఈ వూర్లో పార్టీలు లేవు. ఐకమత్యంగా వుంటారు." మూర్తి.

"ఒక విధంగా మంచిదే కానీ .. రెండు పార్టీలున్నప్పుడే సాధారణంగా వూరు అభివృద్ధి చెందుతుంది. ఇప్పుడు చూడు, రాయుడుగారు వంతెన వద్దన్నారు — అది రాలేదు. మరోక పార్టీ వుంటే ? ..తప్పక వచ్చేది. ఏమయినా . రాయుడుగారు పోతేనే కానీ...గ్రామం బాగు పడదు "

"హత్య చేయమంటావా ?" నవ్వుతూ




అన్నాడు మూర్తి.

"హత్య చేయనవసరంలేదు. ఆయనకు పోటీగా నిలబడితే చాలు "

"వద్దు రమణా అనవసరంగా...పార్టీలు తేవద్దు " అన్నాడు మూర్తి

రమణ మాట్లాడలేదు

"ఎప్పుడో ఒకప్పుడు ఆయన తప్పక మారతారు." అన్నాడు మూర్తి.

"అసంభవం. ఆయన మారరు. నీవు నమ్ముతావో నమ్మవో కానీ...ఆయన పుట్టిన దగ్గర్నుంచి ఈ వూరు, దీనిచుట్టు ప్రక్కల పల్లెలు తప్ప మరే వూరు చూసి ఎరుగడు. పట్నం ఒకసారయినా పోయివస్తే ఆలోచనలు నాగరికత మీదకు మళ్లుతాయి.. "

"మునసబుగారు, కరణంగారు పోయివస్తారుగా "

"అయితే ? .. వాళ్లవలనేమవుతుంది ?" ఇద్దరూ కొంచెంసేపు మాట్లాడుకొని లేచారు.

* * *

"ఏవోయ్ మూర్తీ . !" పిలిచారు పంతులుగారు.

ఆగాడు మూర్తి.

"ఇంటికి పోదాంపద. " అన్నారు .

గుండె దడదడ లాడింది మూర్తికి.

"ఇంటికా?... అబ్బె...వద్దండీ...తర్వాత కలుస్తాను " అన్నాడు

"మా అమ్మాయి లేదు లేవయ్యా. వూరెళ్లింది" అన్నారు.

'హమ్మయ్య' అనుకొని బయలుదేరాడు.

"నాకు కొన్ని వ్రాసిపెట్టాలయ్యా, తీరిక లేక ఛస్తున్నా, ఇనస్పెక్షనుంది" అన్నారు.

"అలాగేలెండి" అన్నాడు.

ఆయన కొన్ని కాగితాలు పుస్తకాలు యిచ్చి చూపించారు. మూర్తి వ్రాస్తూ కూర్చున్నాడు.

"అన్నట్లు ... మొన్న మా ఆవిడకు కడుపునెప్పి వచ్చిందోయ్ .." అన్నారు.

తలెత్తి చూసాడు మూర్తి.

"రోజూ వస్తూనే వుంది. శర్మ మందు పనిచేయలేదు. నాకు తెలియకుండా వే డాక్టరమ్మకి చూపించిందట. ఆవిడ మందు వేసింది. తగ్గిపోయింది మంచి చేయిలేవయ్యా. అన్నట్లు ఈ విషయం ఎక్కడా చెప్పకుమీ" అన్నారు.

నవ్వి, బుర్రవూపాడు మూర్తి.

రామయ్యగారు కబురంపితే ఆయనదగ్గరకు వెళ్ళాడు

ఆయన మూర్తికి మజ్జిగ యిచ్చి, గౌరవంగా చూసి విషయం చెప్పారు

"మా అబ్బాయిని పట్నంలో కాన్వెంటుకి పంపాలనుకుంటున్నానయ్యా ఏదో పరీక్షుందట. దానికోసం నువ్వు మావాడికి కాస్త పాఠాలు చెప్పాలి. ఒక నెలరోజులు చాలు..."

"ఇక్కడ హైస్కూలు వుంది కదండీ అంతదూరం ఎందుకు?" కావాలనే అన్నాడు.

"హైస్కూలు బాగోలేదయ్యా. ఇక్కడ చదువులు సాగవు"

"నిజమే. చదువులు సాగవు టీచర్లు కూడా సరిపడరు మీకు డబ్బుంది మీ అబ్బాయిని పట్నంలో కాన్వెంటులో చదివిస్తారు. కానీ బీదవాళ్ళు వాళ్ళ పిల్లల్ని యిక్కడే చదివిస్తారు. మరి వాళ్ళ చదువులు పాడవవాండీ ?"

ఆయన మాట్లాడలేదు.

"స్కూలుకి ఒక బిల్డింగు వుండి, టీచర్లు



దొంగ రవాణా ప్రభువుగా వాసికెక్కిన హాజీ మస్తాన్ మీర్జా బెంగుళూరులో అరెస్ట్ చేయబడ్డాడు

మరొక అయిదుమంది వుంటే .ఈ స్కూలు బాగుపడుతుంది"

"నిజమే" అన్నారు.

భలే సంతోషం వేసింది మూర్తికి.

"మీరు ఈ విషయం ప్రెసిడెంటుగారితో చెప్పి ఆయన్ని ఒప్పించండి"

"అలాగే... రాఘవయ్య వాళ్ళతోకూడా మాట్లాడతాను. మరి మా అబ్బాయికి..."

"అలాగేలెండి చెప్తాను"

మూర్తి లేచాడు.

* * *

గోపి పరిగెత్తుకుంటూ వచ్చాడు.

"మాస్టారూ మాయింటిపక్క రాజయ్య లేడండీ. వాళ్ళబ్బాయికి ఎదో అయిందండీ. డాక్టరమ్మ దగ్గరకు తీసికొని వెళ్ళారు"

ఆయాసపడుతూ చెప్పాడు

మూర్తి గబగబ సుశీల దగ్గరకు వెళ్ళాడు.

పిల్లవాడిని రాజయ్య ఎత్తుకుని వున్నాడు

అతని భార్య సుశీల కాళ్ళకి చుట్టుకొని ఏడుస్తున్నది.

"నువ్వు వదులమ్మా . పిల్లవాడిని చూడనీ" అంటున్నది సుశీల

మూర్తి ఆమెను విడిపించి, పిల్లవాడ్ని


# 23% వడ్డీ గడించండి

ఐఓబివారి విశిష్టమైన

## ద్వంద్వ పొదుపు పథకం

కోరిన దానిని ఎన్నుకోండి!

| డిపాజిట్ కాలం (మాసములలో) | వడ్డీ% సాలుకు (సుమారుగా) |
|---|---|
| 181 | 23 |
| 157 | 20.5 |
| 121 | 17 |

| డిపాజిట్ కాలం (మాసములలో) | వడ్డీ% సాలుకు (సుమారుగా) |
|---|---|
| 85 | 14.5 |
| 62 | 13 |
| 37 | 10.3 |

మీకు సమీపంలోగల ఐఓబి బ్రాంచితో సంప్రదించండి

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు

FDS IOB 2078 TEL A

"ఏమిటీ?.. ఏమయ్యా యింకా ఆ విషయం మర్చిపోలా ? స్కూలుకి బిల్డింగెందుకయ్యా? . ఏమయ్యా రామయ్యా?"

"చిత్తం .ఇప్పుడప్పుడే అనవసరమండీ"

"ఇప్పుడప్పుడే ఏమిటీ . అసలు అనవసరం "

"చిత్తం . మరేనండి" అన్నాడు రాఘవయ్య

మూర్తికి కళ్లు తిరిగాయి

"ఏమిటయ్యా మూర్తీ అలావున్నావ్?" ఆదుర్దాగా అడిగారు రాయుడుగారు

"అబ్బె...ఏం లేదండీ కళ్లుతిరిగేయి" అన్నాడు చెట్టు నాసరాగా పట్టుకొని

* * *

సుశీల పెండ్లికి వెళ్లివచ్చాడు మూర్తి అయిదు రోజులున్నాడక్కడ, వాళ్ల బలవంతం మీద

భోజనం చేస్తున్న మూర్తినడిగింది జయమ్మ,

"ఇంకా ఎన్నాళ్లు వంటరిగా వుంటావ్ మూర్తీ?" మూర్తి కర్థం అయింది. మాట్లాడలేదు

"రాయుడుగారు నిన్న మనిషిని పంపారు వాళ్లమ్మాయిని నీ కివ్వాలని వుందట"

ముద్ద నోట్లో పెట్టుకోబోయి ఆగి, విస్మయంగా జయమ్మను చూసాడు

"నిజమే మూర్తీ మంచి సంబంధం. అమ్మాయి బాగానేవుంటుంది నువ్వు చూస్తానంటే . పెళ్లిచూపులు "

"క్షమించత్తయ్యా" అన్నాడు మూర్తి తలవంచుకొని

"ఏంమూర్తీ ఈ పెండ్లి నీకిష్టంలేదా?"

"అవునత్తయ్యా నేను కృష్ణారావు గారమ్మాయి సీతను చేసుకోవాలనుకుంటున్నాను" కొంచెం సిగ్గుపడుతూ అన్నాడు.

"మూర్తీ!"

"అవునత్తయ్యా! ఆ అమ్మాయిని చేసుకుంటాను" అంటూ భోజనం ముగించాడు

* * *

"అయితే నీ ప్రయాణం నిజమేనా ?" బాధగా అంది జయమ్మ

"నిజమేనత్తయ్యా నేనిక్కడుండలేనత్తయ్యా ఎవరికీ స్వంత అభిప్రాయాలుండవుప్ప్ ." అన్నాడు

"నాకు తోడు వుంటావని ఆశపడ్డాను" నిట్టూర్చింది

"మించి పోయింది లేదత్తా ఎదయినా ఉద్యోగం సంపాదించి నిమ్మా అక్కడికి తీసికొని వెళ్తాను" అన్నాడు బెడ్డింగు కడుతూ

మాట్లాడలేదు జయమ్మ

"సాయంత్రం వెళ్లరాదూ . " అంది

"వద్దత్తయ్యా ఫ్రెండ్‌కి ఉదయం బస్సులో వస్తున్నట్లు ఉత్తరం వ్రాసాను" అన్నాడు

వెంకన్న పెట్టీ, బెడ్డింగు తీసికొని వెళ్లాడు

"వెళ్లొస్తానత్తయ్యా బాధపడకు. నీవూ పట్నం వచ్చేద్దువు కానీ కృష్ణారావు గారితో పెండ్లి విషయం మాట్లాడు మరొక సం . నాకు కట్నం తీసికోవడం యిష్టం లేదు" అన్నాడు మెట్లు దిగుతూ

జయమ్మ గుమ్మం దగ్గరే నిలబడి పోయింది. మూర్తి బయలుదేరాడు

పంతులుగారమ్మాయి ముగ్గులు పెడుతున్నది ముందుకు కదిలాడు మూర్తి, ఆలోచిస్తూ

"డూ డూ డూ బసవన్నా" సన్నాయి శబ్దంతోపాటు పాట మూర్తి ఆగాడు

"అమ్మగారికీ దండంపెట్టు"

బుర్రవూపి, కాలువంచింది - గంగిరెద్దు

'అయ్యగారికి దండం పెట్టు . "

కాలువంచి, బుర్రూపింది

"అమ్మగారు, అయ్యగారు చల్లగా వుండాల"

తలూపింది

మూర్తి అతని దగ్గరకు వెళ్లాడు

"ఇది గంగిరెద్దు కదూ ?" అడిగాడు మూర్తి

"అవును దొరా" అన్నాడు, మూర్తిని తెల్లబోయి చూస్తూ.

"మరింకేమోయ్, నువ్వీ గ్రామానికి ప్రెసిడెంటు అయిపోవచ్చు" నవ్వుతూ అన్నాడు

తెల్లబోయాడతను

"ఈ గ్రామంలో గంగిరెద్దులు చాలా వున్నాయి వాటి వాడిస్తున్నాడు మీ ప్రెసిడెంటు ఎందుకయినా మంచిది, వచ్చే ఎలక్షన్లో నువ్వు నిలబడు"

ముందుకు నడిచాడు మూర్తి

మూర్తి మాటలతని కర్థం కాలేదు

'పిచ్చేమో' అనుకున్నాడు

"డూ డూ డూ బసవన్నా... అమ్మగారికీ దండంపెట్టు"

తలూపింది గంగిరెద్దు

ఆ గంగిరెద్దే కాదు, ఏ గంగిరెద్దేనా తలూపుతుంది అసలు ప్రతిదానికీ తలూపేవి గంగిరెద్దులే

---

అందించలేదు అని వారు అంటారు ఇవన్నీ వారి పాఠ్య గ్రంధాలలో పొందుపరచబడ్డాయి భారతాన్ని సెరిబ్రెకోవ్ లనువదించినా, అంత ప్రచారం పొందలేదు భారతీయులు జ్ఞానకాండను బాగా పెంచారని వారి ప్రశంస ఏమైనా, రచయిత అక్కడ హాయిగా ఉండవచ్చు యువకవి యెవ్యుతెషెంకోవ్ కవితా సంపుటిని అచ్చు వేస్తామంటే దాదాపు ఇరవయి లక్షల ఆర్డర్లు వచ్చాయి రెండు లక్షల ప్రతులే ముద్రించవలసి వచ్చింది" అన్నారు ఆయన తెలుగు రచయితలలో విశ్వనాధ, బుచ్చిబాబు, శ్రీశ్రీ, చలం, మొదలయినవారు వారికి బాగా పరిచితులన్నారు "ప్రతి వారికీ పనిచేయడం జన్మ హక్కు 100 రూబుల్సు కనీసపు జీతం 700 గరిష్ట పరిమితి హెచ్చు జీతాలు తరచు అకడెమీషియనులవి సామాన్యుని జీవితం

## హైదరాబాద్ నోట్‌బుక్

(5 వ పేజీ తరువాయి)

ఎంతో మెరుగు మాంసం తిని రొట్టె నంజుకుంటారు ఆయా రుతువులలో పండ్లు కూరగాయలు బాగా తింటారు చలికాలంలో కూరగాయల ధర విపరీతం కిలో టొమాటో రెండు మూడు రూబుల్సు వరకు పోతుంది అని వివరించారు లెనిన్‌గ్రేడ్ విశ్వవిద్యాలయంలో తెలుగుంది కాని, హిందీకి ఎక్కవ ఆదరం ఒక్క తాష్కెంట్‌లోనే 200 హిందీ పాఠశాలలు ఉన్నాయి" అన్నారు అంతా విని, మన దేశంలో రచయిత ఎప్పుడు బాగుపడతాడు అనిపించింది

ఉపశ్రుతి

"విదేశాలకు వెళ్లేవారిలో 40 శాతం విజ్ఞానవేత్తలుట తెలుసునా సార్?" అన్నాడు ఒక దేశాభిమాని

"మనది కర్మ భూమి సార్, విజ్ఞానవేత్తలు ఎంతమంది వెళ్లితే ఏమిటి? తత్త్వవేత్తలు మన దేశంలో మిగిలితే చాలు" అన్నాడు ఒక వేదాంతి

